మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# మన్యంకొండను అద్భుతంగా మారుస్తాం..

- డబుల్ రోడ్డు, బోటింగ్, రోప్ వే ఏర్పాటు చేస్తాం
- కృష్ణా జలాలతో పుణ్యస్నానాలు చేసేలా ఏర్పాట్లు
- భక్తులు ఒక రోజులు కొండపైనే బస చేసేలా చర్యలు
- కొండ కింద చెరువులో మూవింగ్ హోటల్, బోటింగ్
- పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి26,ప్రభాతవార్త:** మన్యంకొండను ఆధ్యాత్మిక క్షేత్రంగా, అత్యంత అద్భుతంగా అభివృద్ధి చేస్తామని పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం మన్యంకొండను సందర్శించారు. నిర్మాణంలో ఉన్న డబుల్ లైన్ రహదారి, సెంట్రల్ మీడియన్, చెరువు అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. రూ.52లక్షలతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రహదారి మధ్యలో ఇరువైపులా మొక్కలు, పచ్చని గడ్డి పెంచాలని సూచించారు. మన్యంకొండ బ్రహ్మోత్సవాల నాటికి కొండపై నిర్మిస్తున్న 18 గదులను భక్తులకు అందుబాటులోకి తేవాలన్నారు. వీటిని ముందుగా పేద తరగతి, మధ్య, సేవాదళ్, వీఐపీలకు ప్రాధాన్యం ప్రకారం కేటాయించాలన్నారు. మన్యంకొండ వద్ద అతిపెద్ద అన్నదానం సత్రం నిర్మిస్తామన్నారు. రోప్ వే నిర్మాణాన్ని త్వరలో చేపడుతామన్నారు. రోప్ వద్ద నుంచి నేరుగా దర్శనానికి వెళ్లేలా ఏర్పాటు చేయాలన్నారు. సెంట్రల్ మీడియన్‌లో లైటింగ్,ఎల్ఈడీలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మంత్రి దేవాలయం వద్ద షెడ్డు పొడిగింపు విస్తరణ పనులు, డైనింగ్, కిచెన్ షెడ్డు పనులను ప్రారంభించారు. షెడ్డును పొడిగించడమే కాకుండా ఒకే వద్ద రెండు పెండ్లిళ్లు జరిగేలా అక్కడే కిచెన్ డైనింగ్ ఉండాలన్నారు. పక్కనే టూరిజం హోటల్ నిర్మిస్తున్నందునా, అక్కడే రెస్టారెంట్, 35రూములతోపాటు షెడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. పేదలు పెండ్లిల్లు చేసుకుంటే ఉచితంగ పుస్తే, మెట్టలతోపాటు భోజనం వసతి కల్పించేలా ఏర్పాట్లు చేయాలని దేవస్థానం కమిటీ చైర్మన్ అలహరి మధుసూదన్ కుమార్‌కు సూచించారు.కాలినడకన, రోప్ వే ద్వారా కొండపైకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొండపై ప్రస్తుతం ఉన్న 18 గదులతోపాటు మరో 20 గదులను నిర్మిస్తామన్నారు. కొండ దిగువన ఉన్న చెరువును అభివృద్ధి చేసి కృష్ణా జలాలు నింపుతామని, చెరువులో బోటింగ్, మూవింగ్ హోటల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు, పర్యాటకులు ఒక రోజు మన్యంకొండ వద్ద బస చేసేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆంజనేయ స్వామి విగ్రహం పనులను పరిశీలించారు. మంత్రి వెంట గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్, కలెక్టర్ వెంకట్రావు, రైతుబంధు మండలాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, హార్టికల్చర్ ఏడీ సాయిబాబా, ఇరిగేషన్ డీఈ మనోహర్, పీఆర్ ఈఈ రషీద్, డీఈ విష్ణు నాయకులు రాజేశ్వర్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.





మన్యంకొండ వద్ద నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తాం..

- ప్రజల సహాయసహకారాలతో ముందుకెళ్తాం
- మహబూబ్‌నగర్ నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కే నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి26,ప్రభాతవార్త:** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు నిత్యం కృషి చేస్తామని మహబూబ్‌నగర్ నూతన ఎస్పీ కే నరసింహ తెలిపారు. గురువారం మహబూబ్‌నగర్ ఎస్పీ కార్యాలయంలోని ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంకటేశ్వర్లు రిలీవ్ కాపీలపై సంతకం చేసి, కే నరసింహకు బాధ్యతలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో తనకు మహబూబ్‌నగర్ జిల్లాతో అనుబంధం ఉందన్నారు. ప్రొబేషనరీ డీఎస్పీగా ఇక్కడ విధులు నిర్వహించడంతో ఈ ప్రాంతం, ప్రజలతో అవగాహన ఉందన్నారు.



మహబూబ్‌నగర్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న కే నరసింహ

# ఘనంగా 74వ జాతీయ గణతంత్ర వేడుకలు..

## జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి:జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**మహబూబ్‌నగర్‌బ్యూరో,జనవరి 26 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు పిలుపునిచ్చారు. 74వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయ గ్రౌండ్‌లో పతాకావిష్కరణ చేశారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, పేదరిక నిర్మూలనకు జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆయా రంగాలలో సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్ వివరించడమే కాకుండా,రానున్న రోజులలో చేపట్టనున్న కార్యక్రమాలపై కూడా తన సందేశంలో జిల్లా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అభివృద్ధిని కూలంకశంగా తెలియజేశారు. జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు ఇదే విధమైన సహకారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. అంతేకాక వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి. అనంతరం ఆయా శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



జెండాకు సెల్యూట్ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



జెండాకు సెల్యూట్ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



స్వాతంత్ర సమరయోధులను సన్మానిస్తున్న కలెక్టర్



విద్యార్థులతో జిల్లా కలెక్టర్, అధికారులు

# జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచడానికి జిల్లా యంత్రాంగం కృషి..



జిల్లా ఎస్పీ అపూర్వ రావును శాలువా, మెమొంటో తో సత్కరిస్తున్న కలెక్టర్ మంత్రి



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి



జెండాకు సెల్యూట్ చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి



జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**వనపర్తి ప్రతినిధి,జనవరి 26 ప్రభాతవార్త :** 74 గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) వనపర్తిలో గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా ఎస్పీ అపూర్వరావుతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పోలీసుల గౌరవవందనం స్వీకరించి జిల్లా కలెక్టర్ పతాక ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భారతీయులందరికి గొప్ప జాతీయ పండుగ అని స్వాతంత్ర్య కోసం పోరాడిన ఎందరో మహనీయులను త్యాగమూర్తులను రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకోవడం మన కర్తవ్యమని వారి అసమాన త్యాగాల ఫలితంగానే నేడు మనం ఈ వేడుకలను ఘనంగా జరుపుకునంటున్నామని ఆమె అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన మంత్రి, జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు,ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మిత్రులకు విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. నేడు మనందరికి పండుగ రోజు ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనది అన్నారు. డా.బీ.ఆర్.అంబేద్కర్ సారధ్యంలో రాయబడిన భారతరాజ్యాంగం 1950, జనవరి 26న అమల్లోకి వచ్చిందన్నారు. భారతదేశ స్వాతంత్ర వచ్చిన తరువాత దేశం అనేక రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించి, పరిశ్రమలు, జాతీయ రహదారులు వ్యవసాయ, విద్య, ఆరోగ్యం, ఆహార ఉత్పత్తిలో ముందంజలో ఉన్నామని అన్నారు. జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ఆమె వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచడానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రగతిలో పాలుపంచుకుంటున్న మంత్రి, ఇతర ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. జిల్లా న్యాయమూర్తులు శాంతిభద్రతలు కాపాడుతున్న జిల్లా పోలీసులు, జిల్లా ఉన్నతాధికారులు, ఉద్యోగులు, ఎన్‌సీఓఎస్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు వివరించి, ప్రభుత్వ పథకాలు చివరి గడపకు చేరేలా తమవంతు సహకారం అందిస్తున్న ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాల, బాలికలకు ఆశీస్సులు, అధికారులు, ప్రజా ప్రతినిధులకు గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం సంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు అవదజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, డి.వేణుగోపాల్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ షాకీర్‌హుస్సేన్, ఆర్డీఓ పద్మామవతి, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరిని ఎండగడతాం

**నవాబ్‌పేట,జనవరి26 ప్రభాతవార్త:** నవాబ్‌పేట మండలం దేపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏఐసిసి పిలుపు మేరకు టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం భారత్ జోడో యాత్ర కొనసాగింపుగా భారత్ జోడోయాత్ర కొనసాగింపుగా హాత్ జోడో యాత్రను నవాబ్‌పేట మండలం దేపల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటిం టికి తిరుగుతూ ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర కొనసాగింపుగా హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన పేర్కొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎర్రశేఖర్

# జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..

### వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వరావు

**వనపర్తి క్రైమ్,జనవరి 26 ప్రభాతవార్త :** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అపూర్వ రావు జాతీయ జెండావిష్కరించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలకు, కార్యాలయ అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం రావడం అదృష్టంగా భావించి సక్రమంగా విధులు నిర్వహించి, ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ప్రజల్లో పోలీసు అధికారులు సిబ్బంది మమేకమై విధులు నిర్వహించినప్పుడే, ప్రజలకు ఎప్పుడు గుర్తుండిపోతుందని తెలిపారు. బీ. ఆర్.అంబేద్కర్ అతిపెద్ద భారాత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిశానిర్దేశం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు విధులు నిర్వహిస్తున్నారు. ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం వారిని ఎప్పుడు మనం స్మరిస్తూ ఉండాలని వారి త్యాగఫలం ద్వారా మనం నేడు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. తెలంగాణ పోలీసులు దేశంలోరు అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందిదన్నారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి జిల్లా ప్రజలకు ఆదరాభిమానాలు చూరగొనడం జరుగుతుందని అన్నారు. గణతంత్ర దినోత్సవం జెండావిష్కరణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎస్పీ ఆనంద్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసచారి, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జగన్, వెంకట్, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ తాజుద్దీన్, పట్టణ ఎస్ఐ యుగంధర్ రెడ్డి, వనపర్తి పట్టణ 2వ ఎస్ఐ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ జలెంధర్, తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





జాతీయ జెండ ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ అపూర్వరావు, పోలీసు అధికారులు

# మంచి మనస్సున్న నేత ఎంపీపీ మేఘారెడ్డి..

### పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.50వేల ఆర్థిక సాయం..

### కృతజ్ఞతలు తెలిపిన ఆడబిడ్డ తల్లిదండ్రులు..



ఎంపీపీ మేగారెడ్డి పంపిన రూ.50వేల నగదును పెళ్లి కూతురు తండ్రి డీలర్ నాగరాజు కు అందజేస్తున్న గ్రామస్తులు

**పెద్దమందడి,జనవరి 26 ప్రభాతవార్త :** ఆపద ఏదైన అభాగ్యులకు అండగా నిలిచే పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి మద్దిగట్ల గ్రామంలో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.50వేల ఆర్థిక సాయం చేసి తన సహృదయాన్ని చాటుకున్నారు. మద్దిగట్ల గ్రామానికి చెందిన హరిజన్ డీలర్ నాగరాజు దంపతుల కూతురు జీవిత వివాహం జరుగుతున్న విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎంపీపీ మేఘారెడ్డి పేద కుటుంబానికి సహాయం చేయాలని గ్రామస్తులు కోరిన వెంటనే మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పుట్టమోని నారాయణకు రూ.50వేలు పంపించారు. వారు గురువారం పెళ్లి కూతురు ఇంటికి వెళ్లి రూ.50వేలు పెళ్లి కూతరు తండ్రి డీలర్ నాగరాజు కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆడపిల్లలు ఇంటికి మహలక్ష్మీ తో సమానమని ఆడపిల్లలను బారంగా కాకుండా బాద్యతగా పెంచాలని సూచించారు. ఆర్థిక సాయం చేసి ఆదుకున్న ఎంపీపీ మేఘారెడ్డికి డీలర్ నాగరాజు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మేఘారెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నత్తి చంద్రయ్య, యాదయ్య చారి, రమేష్, యూత్ సభ్యులు నగేష్ యాదవ్, రాంబాబు, శివ రామ్, వెంకటేష్, సాయిలు, బందెన్న తదితరులు ఉన్నారు.



ఎంపీపీ మేఘారెడ్డి (ఫైల్ )

# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 26 ప్రభాత వార్త :** భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జాతీయ పతాకం ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కృషివల్ల మనకు రాజ్యాంగం సిద్ధించిందని తెలిపారు. అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్, జడ్పీ ఛైర్మన్ సరిత, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఎమ్మెల్యలు బండ్ల కృష్ణమోహనరెడ్డి, డా. విఎం అబ్రహాంలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. బాలభవన్ విద్యార్థులచే థింసా నృత్యం పలువురిని అలరించింది. అదేవిధంగా సరస్వతి విద్యామందిర్ విద్యార్థులచే భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్‌పై నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. దేశభక్తి ఉట్టిపడేలా ప్రగతి విద్యాలయం విద్యార్థులు రంగేలి నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం రెవెన్యూశాఖ, ఎస్పీ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాములు, డీఎస్పీ రంగస్వామి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

# ప్రతి ఒక్కరూ దేశంలోని మౌళిక వసతుల కల్పన కోసం కృషి చేయాలి..

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి,జనవరి26,ప్రభాతవార్త:** భారతదేశ ప్రజల హక్కులను, ఆత్మాభి మానాలను కాపాడుకునేందుకు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26న జాతీయ పతాకాన్ని ప్రజలు సంతోషాలతో జాతీయ జెండా పండుగను నిర్వహించారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఉదయం 9 గంటలకు జిల్లా ఎస్పీ కే. మనోహర్‌తో కలిసి జాతీయ పతాకావిష్కర ణగావించిన కలెక్టర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఫలాలు పేద బడుగు, బలహీన వర్గా ల ప్రజలకు అందేలా రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కృషి అనిర్వచనీయమన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని అనుసరించి నేటికి భారతదేశానికి అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగుతూ దేశంలోని మౌళిక వసతుల కల్పన కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ఆయా శాఖల్లో విశేషంగా కృషి చేసిన జిల్లా అభివృద్ధిలో పాలు పంచుకున్న అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ.కె.మనోహర్, ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారితో కలిసి ప్రశంస పత్రాలను అందించారు. ఈ వేడుకలకు అదనపు కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మనోహర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే అడ్మిన్ కార్యాలయం వద్ద నాగర్‌కర్నూల్ ఎడీడీఎల్ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.



జాతీయ జెండావిష్కరణ చేస్తున్న కలెక్టర్



జాతీయ జెండావిష్కరణ చేస్తున్న ఎస్పీ కె.మనోహర్

# వనపర్తి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రక్షిత కె.మూర్తి..

### వనపర్తి జిల్లాకు 3వ మహిళ ఎస్పీగా బాధ్యతల స్వీకరణ..

### 2015 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారిని..

**వనపర్తి క్రైమ్,జనవరి 26 ప్రభాతవార్త :** గురు వారం వనపర్తి జిత్తా నూతన ఎస్పీగా రక్షిత కె మూర్తి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఎస్పీ కె.అపూర్వరావు నల్గొండ జిల్లా ఎస్పీగా బదిలీ కాగా ఆమె స్థానంలో 2015 బ్యాచ్ కు చెందిన రక్షిత కె మూర్తి బాధ్యతలు స్వీకరించారు. బాధ్య తలు స్వీకరించిన ఎస్పీ రక్షిత కె మూర్తి ని వన పర్తి జిలాల అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎస్పీ ఆనంద్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస చారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జగన్, వెంకట్, సీఐలు, ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది తదితరులు ఎస్పీకి స్వాగతం పలికారు.



నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ రక్షిత కె మూర్తి

## వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిన ఉబ్బడితండా సర్పంచ్

**ఆడబిడ్డ జన్మిస్తే రూ.5116లు.. సర్పంచ్ శాంతి హరిసింగ్‌ను అభినందించిన గ్రామస్తులు**



**కోయిల్‌కొండ,జనవరి 26 ప్రభాతవార్త :** 74వ గణతంత్ర దినోత్సవం రోజున మండలంలోని ఉబ్బడితండా సర్పంచ్ శాంతి హరిసింగ్ ఓ వినూత్న పథకానికి శ్రీకారం చుట్టి ప్రజా మన్ననలు పొందుతున్నారు. ఉబ్బడితండా గ్రామ పంచాయతీలో ఆడబిడ్డ జన్మిస్తే రూ. 5116 ఇస్తానని గణతంత్ర దినోత్సవం సాక్షిగా ప్రజల ముందు ప్రకటించడంతో గ్రామ పంచాయతీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ శాంతి హరిసింగ్‌ను అభినందించారు. ఇలాంటి వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్‌ను మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు అభినందనలతో ముంచెత్తారు.గతంలో కరోనా సమయంలో మహారాష్ట్రలో చిక్కుకున్న తమ గిరిజనుల కోసం పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి కవిత, గ్రామ ఉపసర్పంచ్ రత్నమ్మ, వార్డు సభ్యులు లక్ష్మణ్ నాయక్, నార్యానాయక్, కె. హరిచందర్, గ్రామపెద్దలు లాలునాయక్, విఠల్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి రోజామణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సంక్షేమ అభివృద్ధి..



**అమరచింత,జనవరి 26 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే బడుగు బలహీనా వర్గాలకు సంక్షేమ అభివృద్ధి జరిగిందని పీసీసీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ అన్నారు. గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకావిష్కరణ చేశారు. పట్టణంలో ముందుగా మహాత్మా గాంధీ, బీ.ఆర్.అంబేద్కర్, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఫిబ్రవరి 6నుండి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో హాత్ సేహాత్ పాదయాత్ర ప్రారంభమవుతుందని పాదయాత్రను విజయవంతం చేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయూబ్‌ఖాన్. ఎస్.ఎమ్ అరుణ్ కుమార్, తులసిరాజ్, శ్యామ్, తౌఫిక్ నాయకులు కార్యకర్తలు

## గార్లపాడు మండల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించండి

**తెలంగాణ మలిదశ ఉద్యమనేత మున్నూరు రవి**



**కోయిల్‌కొండ,జనవరి 26 ప్రభాతవార్త :** గార్లపాడు మండలం కోసం ఐక్యంగా ఉద్యమించి సాధించుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమనేత మున్నూరు రవి పిలుపునిచ్చారు. మండల సాధన కోసం జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి నాలుగో రోజుకు చేరుకున్న సందర్భంగా మున్నూరు రవి వచ్చి తన సంపూర్ణమద్దతు ప్రకటిస్తూ మాట్లాడుతూ కోయిల్‌కొండను మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఉండాలని, ఎలా పోరాటం చేశారో అదే మాదిరిగా గార్లపాడు మండలం కోసం పోరాటం చేసి సాధించుకోవాలన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చబడిన హక్కుల ఆధారంగా మండలాన్ని మీరు సాధించుకుంటారన్నారు. మండల సాధన సమితి జెఏసి కన్వీనర్ ఎం. రామునాయక్, కో కన్వీనర్ వెంకటరాంరెడ్డిలు మాట్లాడుతూ రోజు రోజుకు అన్ని గ్రామాల ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు వస్తుందన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రిలే నిరాహార దీక్షలు నడుపుతారన్నారు.ప్రజల అభీష్టం మేరకు గార్లపాడును నూతన మండలంగా ఏర్పాటు చేయాలని వారు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దస్తగిరి, నేతలు రాఘవేందర్‌రెడ్డి, నవీన్‌కుమార్, ఆంజనేయులు, రవి, వెంకటేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## కేసీఆర్ గద్దెదిగే రోజులు దగ్గర పడ్డాయి..



**వనపర్తి టౌన్,జనవరి 26 ప్రభాతవార్త :** అచల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో జాతీయ కార్యవర్గ సభ్యులు స్వామి పోతురాజు వారిచే జాతీయ పతావిష్కరణ చేశారు. రాష్ట్రప్రభుత్వం ఈ గణతంత్ర దినోత్సవాన్ని అధికార లాంఛనాలతో జరపకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకంగా నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన జాతీయ కార్యవర్గసభ్యులు స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డీ.బీ.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున జెండా పండుగ జరపకపోవడం వెనక ఎన్నో రాజకీయ కుట్రు ఉన్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గద్దె దిగే రోజులు దగ్గరికి వచ్చాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి పాలన చేయాలని ఇదే విధంగా స్వతంత్ర సమరయోధులను అవమానపరిస్తే విద్యార్థి పరిషత్ కార్యకర్తలచే ప్రగతిభవన్ గేట్స్ పగల కొట్టి వచ్చి నిన్ను జైలుపాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జగదీశ్, నగర కార్యదర్శి బాలకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి, భవిత, ప్రణిత, ప్రణీత, గణేష్, మణి, కొమరవెల్లి కేదరనాథ్‌చ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్‌సెట్ అందజేసిన సర్పంచ్ బచ్చిరెడ్డి



**రాజాపూర్,జనవరి 26 ప్రభాతవార్త :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజా పూర్ గ్రామసర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కప్పెరి బచ్చిరెడ్డి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గురువారం మైక్‌సెట్‌ను అందజేశారు. పాఠశాలలో మైక్‌సెట్ లేనందున పలు కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఇబ్బంది అవుతుందని ఈ విషయాన్ని పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఆనంద్‌కుమార్,సర్పంచ్ బచ్చిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన బచ్చిరెడ్డి గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలకు మైక్‌సెట్‌ను అందజేశారు. అడగగానే స్పందించిన సర్పంచ్ బచ్చిరెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయ బృందం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్ బచ్చిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, యువకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## యువకులు స్వశక్తితో ఎదగాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిరుధ్‌రెడ్డి**



**రాజాపూర్,జనవరి 26 ప్రభాతవార్త :** యువకులు స్వశక్తితో ఎదుగుతూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన జంగయ్య అనే వ్యక్తి రంగారెడ్డిగూడ గ్రామ జాతీయ రహదారి పక్కల ఏర్పాటు చేసిన చాయ్‌క్లబ్ షాపును ఆయన ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ స్వశక్తితో ముందుకు వెళ్లినప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రంగారెడ్డిగూడ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



టీడీపీ కార్యాలయంలో





తహసిల్దార్ కార్యాలయంలో..



సబ్ రిజిస్టర్ కార్యాల సిబ్బంది ఆధ్వర్యంలో

**వనపర్తి టౌన్,జనవరి 26 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి మాజీ పట్టణ అధ్యక్షుడు డి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ పట్టణ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. పట్టణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం దాదాపు నూటనలభై కోట్లు దాటినప్పటికిని స్వాతంత్రానికి కన్న ముందు కేవలం 30కోట్ల జనాభాతో ఏర్పడ్డా ఈ సమూలమైన భారతదేశం ఎంతో శక్తులు వడ్డీ నాటి స్వాతంత్ర సమరయోధులు మనకు స్వాతంత్రం తెచ్చిపెట్టారని అన్నారు. రాజ్యాంగం మొదటి అధికారికమైనటువంటి భారతదేశం స్వయంప్రతిగా రాజ్యాంగం ఏర్పడిన దినం 1949 నవంబర్ నెలలో జరిగింది దాని తరువాత జనవరి 26 1950 పూర్తి స్థాయి ప్రత్యేకమైనటువంటి కార్యాచరణ యంత్రాంగం రూపుద్దికున్నదని నేటికి నూడు గుండుసూది తయారు చేసి కంపెనీ లేనటువంటి భారతదేశంలో నేడు అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు కమ్మర్ మియా, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు అనిస్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, కౌన్సిలర్ బ్రహ్మం, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, సమ్మర్ రామ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబ, వనపర్తి అసెంబ్లీ కోఆర్డినేటర్ డి.వెంకటేష్, వనపర్తి పట్టణ ఓబీసీ అధ్యక్షుడు మన్నెంకొండ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాన్, జేవాదళ్ ఉపాధ్యక్షుడు భానుప్రకాష్, ఇర్షాద్, నాగన్న, వెంకటేష్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్షయ మన్యం యాదవ్, మెంటెపల్లి రాములు, జి.లక్ష్మయ్య, నాగరాజు, వెంకటేశ్వర్ రెడ్డి, దిలీప్, మసికొండ రాంజీ నాయక్,చిట్టెమ్మ,లీలావతి,అబ్దుల్లా,గోపిసాగర్, మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు చరణ్, నరసింహ, వెంకటేష్ రమేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో...**
భారత 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా టీడీపీ జిల్లా కార్యాలయంలో నందిమల్ల అశోక్ జాతీయ పతావిష్కర చేశారు.ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు బి.రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.బీ.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని అంబేద్కర్ ఆశయాలను సాధించడానికి అందరు కృసి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య యాదవ్, దస్తగిరి, నందిమల్ల శారద, రాష్ట్ర యువ నాయకులు జమీల్, రవి యాదవఖ, కౌన్సిలర్ ఏర్పుల లక్ష్మీ, ఫారుఖ్, హనుమంతు, రాజు, చిట్యాల, బాలరాజు, ఖలీల్ పాల్గొన్నారు.

**సబ్ రిజిస్టర్ కార్యాలయంలో...**
వనపర్తి టౌన్,జనవరి 26 ప్రభాతవార్త : 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. జాతిపిత మహాత్మ గాంధీ, రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. వనపర్తి సబ్ రిజిస్టర్ క్రిస్టఫర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి దస్తావేజు లేఖల సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ జహంగీర్, కార్యాలయ అధికారి కృష్ణంరాజు, భాను, జమీర్, గంగాధర్, దస్తావేజు లేఖరులు కుమారస్వామి, కృష్ణ గౌడ్, ఆదిల్, సుంధరమేష్, ఉందెకోటి శ్రీకాంత్, గోనెల నరేష్ కుమార్, ఆంజనేయులు గౌడ్, కార్యాలయ సిబ్బంది మాధవి, రేణుక, చంద్రశేఖర్, సత్యనారాయణ, అహ్మద్ పాష, రామస్వామి, రహీం, సలీం, సందీప్, శివ నాయక్, ఉందె కోటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**జల్లాఘణపురంలో...**మండలపరిధిలోని అన్ని గ్రామాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బానుప్రకాష్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓ విజయ్ కుమార్, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ వెంకటేష్ గౌడ్, ఎంఆర్సీ భవనంపై ఎంఈఓ ఉషారాణి, సింగిల్‌విండో కార్యాలయంపై పీఏసీఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో పై మండల వ్యవసాయశాఖ అధికారి మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయితీలపై జెండా ఆవిష్కరణ గావించారు. మండల పరిధిలోని పాఠశాలల విద్యార్థులు తెల్లవారుజామున ప్రభాత్ భేరీ ర్యాలీలు నిర్వహించి జాతీయ నాయకులను స్మరిస్తూ భారత్ మాతాకీ జై అనే నినాదాలు మిన్నంటేలా అర్ధనాదాలు చేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కార్యాలయాలపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. జెండావిష్కరణ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎంపీపీ కృష్ణా నాయక్, జడ్పీటీసీ సామ్యా నాయక్,పీఏసీఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి, వైస్ చైర్మెన్ క్యామరాజు, ఎస్ఐ వెంకటేష్ గౌడ్, సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ ఆశాజ్యోతి, శ్రీవాణి, గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు.

**మూసపేటలో..** మండల కేంద్రంతో పాటు సంకల్‌మద్ది, వేముల, నందిపేట్, పోల్కంపల్లి, జానంపేట, నిజాంపూర్, తుంకిలిపూర్, తిమ్మాపూర్, చక్రాపూర్, అచ్చాయిపల్లి తదితర గ్రామాల్లో అంగరంగ వైభవంగా 74వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలు సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. జానంపేట విశ్వభారతి పాఠశాల ఆధ్వర్యంలో గ్రామంలో 60 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిపి గుపాని కళావతి కొండయ్య, తహసిల్దార్ మంజుల, ఎంపిడిఓ స్వరూప, ఎంపిఓ సరోజ, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రాజేందర్‌రెడ్డి, ఏఈ లక్ష్మణ్‌గౌడ్, ఎపిఓ పులెందర్, ఎస్సై నరేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి జమీర్, మండల రైతు సంఘం అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, మండల సింగిల్ విండో ఛైర్మన్ బండ వెంటేశ్వరరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
**తెల్కపల్లి...**మండలకేంద్రంలో, పరిసర గ్రామాల్లో గురువారం 74వగణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలు, గురుకులాలు, స్వచ్ఛంద, రక్షకభట, మండల వ్యవసాయ శాఖ, ఎంఈఓ, సింగిల్‌విండో కార్యాలయాలలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ కొమ్ము తబితారాణి, ఎంపిపి కొమ్ము మధు, ఎంపిడిఓ చెన్నమ్మ, ఏఓ సందీప్‌కుమార్‌రెడ్డి, ఎంఈఓ చంద్రుడు నాయక్‌తో పాటు సింగిల్‌విండో ఛైర్మన్ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల పాఠశాలల కరస్పాండెంట్‌లు, ప్రిన్సిపాళ్లు, నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువకులు, యూత్ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

**కౌకుంట్ల కొత్తమండలంలో**
**దేవరకద్రలో...**
ఉమ్మడి దేవరకద్ర మండలంలో కొత్తగా ఏర్పడిన కొత్తమ ండల ం కౌకుంట్లలో గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మొదటిజెండా ఎగిరింది. కౌకుంట్ల కొత్త మండలం ఏర్పడిన తరువాత జెండా పండుగ రావడ ం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా మండలంలో గణతంత్ర వేడుకలను ఆనందోత్సాల మధ్య ఘనంగా నిర్వహించారు. మొదటిసారిగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శివరాజ్ జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సర్పంచ్ స్వప్నకిషన్‌రావ్ మాట్లాడుతూ మొదటిసారి కొత్త మండలం ఏర్పడిన తరువాత జెండాను ఎగురవేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామస్థుల సహకారం ఉన్నంతకాలం గ్రామాభివృద్ధికి పాటుపడుతూనే ఉంటామన్నారు. ఐక్యమత్యంగా కొత్త మండలం అభివృద్ధికి సమిష్టిగా కృషిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్నకిషన్‌రావు,ఉపసర్పంచ్ నరపసింహ్మలు,మాజీ యంపీపీ గోపాల్,వార్డు సభ్యుడు నరేశ్,నాయకులు కిషన్‌రావు,రవీందర్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,శివకుమార్,జపశంగీర్,తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది,గ్రామ పెద్దలు,యువకులు తదతరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసిల్దార్



పిరమిడ్ విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు



కౌకుంట్లలో జెండా ఎగురవేస్తున్న తహశీల్దార్

## దేవరకద్రలో హాత్ సే హాత్ జోడో అభియాన్ ప్రారంభం



దేవరకద్రలో వ్యాపారిని పరిచయం చేసుకొంటున్న కాటం

**దేవరకద్ర,జనవరి 26 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను ప్రారంభించారు. దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్ అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏఐసిసి ఆదేశాల మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రారంభించింది. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండు వద్ద వ్యాపారులను,ప్రజలను కలిసి యాత్ర విశిష్టతను ప్రదీప్‌కుమార్‌గౌడ్ వివరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రదీప్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. వచ్చేనెల 6న ఈ యాత్రను దేవరకద్ర మండలంలో ప్రారంభిస్తామని ప్రదీప్‌కుమార్‌గౌడ్ తెలిపారు.ఆ రోజు నుండి ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్ర గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. అలాగే ప్రతి ఇంటికి యాత్ర స్టిక్కర్లు వేస్తామన్నారు. బీఆర్ఎస్,బీజేపి ప్రభుత్వాలు చేస్తున్న ప్రజావ్యతిరేక పనులను కూడ ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్వ రాందాసు,నాయకులు నసింహ్మరెడ్డి,రాము,జగన్మోహన్‌రెడ్డి,సత్తి,రవి,గణేష్,హన్మిరెడ్డి,అంజద్‌అలి,చిన్న, నరసింహ్మ,ఖాదర్,రాములుగౌడ్,సాయిలుగౌడ్,క్రాంతికుమార్‌గౌడ్‌లతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక అండ..



ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

**శ్రీరంగాపురం,జనవరి 26 ప్రభాతవార్త :**అనారోగ్యంతో మృతి చెందిన మిత్రు ని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచి స్నేహబంధాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని నాగరాల గ్రామానికి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 13న మరణించాడు. శ్రీరంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002 10వ తరగతి విద్యార్థులు వెంకటయ్య కుటుంబం ఆర్థిక ఇబ్బందులను గుర్తించి చిన్ననాటి నుండి అత నితో పాటు కలిసి చదువుకొని 2002 సంవత్సరంలో 10వ తరటతి పూర్తి చేసిన మిత్రుల బృందం ఆదుకున్నారు. వారంతా చిన్ననాటి స్నేహితులు కలసిమెలసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాల్లో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకోని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదు ను సేకరించి మొత్తాన్ని మిత్రుని భార్యకు రూ.27,500 ఆర్థిక సాయం అందజేశారు. గురువారం రిపబ్లిక్ డే దినోత్సవంలో భాగంగా నాగరాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో తోటి మిత్ర బృందం, టీచర్ నరేష్ యాదవ్, గోపాల్ నాయక్, ప్రమోద్ ల చేతులమీదుగా గ్రామ సర్పంచ్ నిర్మల రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి సమక్షంలో స్నేహితుడు వెంకటయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులోనూ తమ మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

**వనపర్తి టౌన్,జనవరి 26 ప్రభాతవార్త :**తెలంగాణ రైతు సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఢీల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని అచల భారత రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంబేద్కర్ చౌరస్తా నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ట్రాక్టర్స్, వాహనాల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ మాట్లాడుతూ రైతుల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు నల్లచట్టాలను ఉపసంహరించుకొని రైతుల సమక్షంలో రాతపూర్వకంగా ఇతర డిమాండ్ ల పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నేటి వరకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయడం లేదని స్వామి నాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50% రుణాలు కలిపి మద్దతు ధర నిర్ణయించే చట్టం చేయాలని, దీనికోసం రైతు సంఘాల ప్రతినిధులతో కూడిన కమిటీని నియమించాలన్నారు. రైతుల రుణాలను రద్దు చేయాలని, రుణ విమోచన చట్టం చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని అన్నారు. సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి మాట్లాడుతూ లక్కింపూర్ కేర్ ఘనటలో బాధ్యులైన హోం మంత్రి అజయ్ కుమార్ మిస్సును మంత్రి పదవి నుండి తప్పించాలని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు దాటిన సన్న చిన్న,. మధ్యతరగతి రైతులకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి. దర్గా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాల్యా నాయక్, మహిళా సంఘం నాయకులు సాయిలీ, కెవిపిఎస్ జిల్లా నాయకులు వెంకటరాములు, పట్నం సంఘం నాయకులు గోపాలకృష్ణ, నాయకులు వెంకటేష్, ఎం.కృష్ణయ్య, భాస్కర్, డి.కురుమయ్య, మదన్, మధు, బాల గౌడ్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయు నాయకులు

## కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ...



**అమరచింత,జనవరి 26 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ నాయకులు కె.ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు జుబేర్ అహ్మద్, అమరచింత మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జీఎమ్ విష్ణువర్దన్ యాదవ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి నుండి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో పాదయాత్రను కార్యకర్తలు విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

## వాడ వాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**జడ్చర్ల,జనవరి 26 ప్రభాతవార్త :** 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జడ్చర్ల పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వ్యాపారులు, పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల పురపాలక కార్యాలయంలో కమిషనర్ షేక్ మహ్మద్, ఛైర్‌పర్సన్ లక్ష్మీరవిందర్, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు జెండా ఎగురవేశారు.

## పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ..



**జడ్చర్ల,జనవరి 26 ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గం పెయింటర్ల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నిజాం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి కట్టుబడి భారతదేశ వ్యవస్థ నడుస్తుండడం ఎంతో సంతోషం, అంబేద్కర్ ఆశ సాధనలో అందరం నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు నాగిరెడ్డి, వెంకటేష్,సందీప్,నవరంగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి26, ప్రభాతవార్త:** గణతంత్ర వేడుకలు ఊరూరా నిర్వహించారు. జాతీయ జెండా రెపరెపలాడింది. పాలమూరు విశ్వవిద్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్ జెండా ఎగురవేశారు. జడ్చర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి జెండా విష్క రించారు. మహబూబ్‌నగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి జెండా ఎగురవేయగా, శాంతికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమూర్, చైర్మన్ కేసీ నర్సింహులు పాల్గొ న్నారు. బీఆర్ఎస్ కార్యాల యంలో జాతీయజెండా రెపరెపలాడింది. మహ బూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా జి మధు సూదన్‌రెడ్డి జెండావిస్కరణ చేయగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఐఎన్‌టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ చౌరస్తాలో జెండా ఎగురవేశారు.















**దేవరకద్ర,జనవరి 26 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. దేవరకద్రలోని యంపీడీఓ కార్యాలయంలో యంపీపీ రమాశ్రీకాంత్ యాదవ్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జ్యోతి, పోలిస్‌స్టేషన్‌లో ఎస్ఐ భగవంతరెడ్డి, వ్యవసాయశాఖ కార్యలయంలో వ్యవసాయాధికారి రాజేందర్‌అగర్వాల్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కొండ విజయలక్ష్మీలతో పాటు ఆయా పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయజెండా ఆవి ష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్బంగా స్థానిక పాఠ శాలలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విధ్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్బంగా ఆయా పాఠశాలలో విధ్యా ర్థులు నిర్వహించి వివిధ సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ఈకార్యాక్రమాలలో ప్రజాప్రజానిధులు, నాయకులు, ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో:** దేవరకద్రలోని ఇందిరాగాంధీ కట్ట వద్ద గురు వారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్బంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మండలంలోని ఆయా గ్రామాలలో:** దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్బంగా ఆయా పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీ లలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రజానిధులు, నాయకులు, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, యువకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ,జనవరి 26 ప్రభాతవార్త:** కోయిల్‌కొండ మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండ లంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గ్రామ పంచాయతీ కార్యా లయంలో గ్రామసర్పంచ్ బి. కృష్ణ, తహసిల్దార్ కార్యాలయంలో తహస ల్దార్ ప్రేమ్‌రాజ్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ జయరాం, మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆశాఖ అధికారి రాంపాల్, పోలీస్ స్టేష న్‌లో ఎస్సై శ్రీనయ్య, మండల పశువైద్యశాఖ కార్యాలయంలో డా. రేవంత్, ఎస్సీ, బిసి హాస్టళ్లలోవార్డెన్‌లు రాధాకృష్ణ, సత్య నారాయణరెడ్డిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపిపి శశికళ, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిటిసిరోజా జగన్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

**మల్దకల్,జనవరి 26 ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవం సంద ర్బంగా టిపిసిసి ప్రతినిధి, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ జాతీయ పతా కాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు వీరు బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గట్టు గౌస్, బాచి, ఇసాక్, రఘునాయుడు, షేక్ జమాల్, రాజేంద్ర, ఇలియాస్, విజయ్‌కుమార్, కిఫాయత్, అలె గ్జాండర్, శివరాజ్, బంగ్లాషశ, కౌసర్‌బేగ్, ముక్రం, భీమ్లానాయక్, మజీద్, రాము, రహీం, వీరేష్, ఖాజా, ఖలీల్, హఫీజ్, మోయిన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిజినేపల్లి,జనవరి 26 ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకుని గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అంజిరెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కృష్ణయ్య, పిఎసిఎస్‌లో ఛైర్మన్ బాలరాజ్‌గౌడ్, వ్యవసాయశాఖ అధికారి కార్యాల యంలో ఏఓ నీతి, ఐకెపి భవనంలో ఎపిఎం రజిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కృష్ణఓబుల్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండ లంలోని ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో ఆయా పార్టీ కార్యాలయాల్లో విద్యా సంస్థలలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు జెండా ఆవి ష్కరణ చేశారు. అనంతరం వివిధ సాంస్కృతిక పోటీల్లో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ గంగనమోని కిరణ్, ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, మండ ల రైతు సమితి అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి, జిల్లా ఎంపిటిసిల సంఘం కన్వీనర్ మంగి విజయ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పులెందర్‌రెడ్డి, నాయకులు ఎద్దులరాజేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

**గద్వాల టౌన్,జనవరి 26 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని డికె బంగ్లా లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ భరతమాతకు స్వాతంత్ర సమర యోధులకు పూలమాల వేసి నివాళులర్పించారు.

**పురపాలక సంఘం కార్యాలయంలో:** గద్వాల పట్టణంలోని పురపాలక సం ఘం కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, వైస్ ఛైర్మన్ బాబర్‌లు హాజరయ్యారు. ఈ సందర్బంగా మున్సిపల్ కమిషనర్ నర్సింహా చేతుల మీదుగా స్వాతంత్ర సమర యోధులు మహాత్మాగాంధీ, డా. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లుఅందజేశారు. కార్యక్రమంలో మున్సి పల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, బిఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో:** నడిగడ్డ హక్కుల పోరా ట సమితి జిల్లా కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ జెండావిష్కరణ చేశారు. కార్యక్ర మంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, మల్దకల్ మండల అధ్య క్షుడు విష్ణు, ఉపాధ్యక్షులు ప్రేమ్‌రాజ్, నజుముల్లా, కార్యదర్శి తిమ్మప్ప, నాయకులు రంగస్వామి, ఉప్పరి కృష్ణ, హనుమేష్, మీసాల కిష్టన్న, గుండన్న, సుదర్శన్, భూపతినాయుడు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ సందర్బంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఎమ్మెల్యే సతీమణి నోట్ పుస్తకాలను, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీ మణి బండ్ల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, జడ్పీవైస్ ఛైర్మన్ సరో జమ్మ, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, వైస్ ఛైర్మన్ బాబర్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మార్కెట్ డైరెక్టర్, ఆలయకమిటి డైరెక్టర్లు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**రాజాపూర్,జనవరి 26 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల కేంద్రంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండ ల కేంద్రంలోమువ్వన్నెల జెండారెపరెపలాడింది. తహసిల్దార్ కార్యా లయం వద్ద విద్యార్థులకు సర్పంచ్ బచ్చిరెడ్డి పెన్నులు అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జెండాకు అధికారులు సెల్యూట్ చేశారు.

**కెటిదొడ్డి,జనవరి 26 ప్రభాతవార్త:** కెటిదొడ్డి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ సుందర్‌రాజు మహాత్మాగాంధి, డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్బంగా విద్యార్థినీ, విద్యార్థులకు తహసిల్దార్ సుందర్‌రాజు నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి మనోహరమ్మ, జడ్పీటిసి రాజశేఖర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు హనుమంతు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుంద, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, ఎంపిడిఓ మహ్మద్ ఆజార్‌మొహిద్దీన్, ఎస్సై వి. వెంకటేష్, ఎంపిటిసి భీమన్న, డిటి శివశంకర్, ఆర్ఐ ఉదయ్‌కిరణ్, ఎంపిఓ అబ్దుల్ సయ్యద్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి రంగన్న, శేక్షావళి, కుమార్, తిరుపతి, పోలీస్ సిబ్బంది, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యుగంధర్‌గౌడ్, కొండయ్య, వీరేష్, ఆర్. వీరన్న, సుందర్‌రాజు, మహ్మద్ అజార్ మొహిద్దీన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వి.వెంకటేష్ పాల్గొన్నారు.

**పోలీస్ స్టేషన్‌లో...**

మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సై మహాత్మాగాంధి, డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్సై వెంకటేష్ నోట్‌పుస్తకాలను బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**ఇటిక్యాల,జనవరి 26 ప్రభాతవార్త:** భారత 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, బ్యాంకులు, పోలీస్ స్టేషన్‌లు, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండాలు ఎగురవేసి ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల 10వ బెటాలియన్‌లో కమాండెంట్ రాంప్రకాష్ అదేవిధంగా కొండేరు గ్రామంలో ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం నివాసంలో అలంపూర్ బారాసా పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్, సీనియర్ నాయకుడు పల్లెపాడు శంకర్‌రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. శాంతినగర్‌లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాల యంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కాంగ్రెస్ నాయకు లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డితో కలిసి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిఇఓ రాఘవ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.సందీప్‌నాయక్, ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ రాజు, ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గోకారి, సింగిల్ విండో కార్యాల యంలో కొండేరు స్టేజీలో హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారాసా పార్టీ నేత మంద శ్రీనాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ తిరుపతయ్య, బీచుపల్లి గురు కుల పాఠశాలలో ప్రిన్సిపల్ వీరారెడ్డి, కస్తూర్బా గాంధి బాలికల విద్యా లయంలో ప్రత్యేక అధికారి ఆసియాబేగం జాతీయ జండాను ఎగురవేశారు. అంతేకాక మండల పరిధిలోని 29 గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానో పాధ్యాయుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సంద ర్బంగా పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు మహనీయుల వేషధారణలు వేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**వీపనగండ్ల,జనవరి 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకు న్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పాండు నాయక్, ఎంపీ డీఓ కార్యాలయంలో కతలప్ప, మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డా, వంశీకృష్ణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామన్ గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రామిరెడ్డి, పశువుల హాస్పిటల్‌లో డా.విజయ్ కుమార్, హైస్కూలలో శ్రీనివాస్‌రెడ్డి, మంజుల దేవి, వ్యవసాయ కార్యాలయంలో డాక్వేశ్వర్ గౌడ్, ప్రాథమికోన్నత పాఠశా లలో అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడు కలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్ రావు, ఎంపీ టీసీ భాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్, గ్రామ సర్పంచ్ వంగూరు నర సింహా రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య పాల్గొన్నారు.

**లింగాల,జనవరి 26 ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యా లయాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్బంగా సింగిల్‌విండో కార్యాలయంలో ఛైర్మన్ హను మంత్‌రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మునిరొద్దిన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ గీతాంజలి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాస్, మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ కోనేటి తిరు పతయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేఖర్, అదేవిధంగా మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ రూపొం దించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి పేద, బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పించిందన్నారు. ప్రస్తుతం సమాజంలో యువత స్వాతంత్ర ఫలితాలను సద్వినియోగం చేసుకుని మంచి మార్గంలో పయనించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి లింగమ్మ, వైస్ ఎంపిపి నారాయణగౌడ్, డిప్యూటి తహసిల్దార్ ముబీనబేగం, నాయకులు పాల్గొన్నారు.

**నవాబ్‌పేట,జనవరి 26 ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవం సంద ర్బంగా మండల స్థాయిలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో తీగలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు మొదటి బహుమతి తీసుకువచ్చిన ఉపాధ్యా యురాలు (బి.సుమలత) తీగలపల్లి చైతన్య యువజన సంఘం సభ్యులు బి.పెంటయ్య, ఎస్.వెంకటయ్య, ఇ.మధుసూదన్‌గౌడ్‌లు ఘనంగా సన్మానించారు. గ్రామసర్పంచ్ జంగయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, స్కూల్ హెచ్ఎం రామచంద్ర, చంద్రమోహన్‌గౌడ్, అరుంధతి పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరెడ్డికి ఉత్తమ సేవ అవార్డు



మంత్రి, కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న తిరుపతిరెడ్డి

**వనపర్తి ప్రతినిధి,జనవరి 26 ప్రభాతవార్త:** వనపర్తి పోలీస్ టాస్క్ ఫోర్స్ టీంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తిరుపతి రెడ్డి ఉత్తమ సేవలకు గాను గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మి న్ భాష, ఎస్పీ అపూర్వరావు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అంతరాష్ట్ర దొంగల ముఠా ను పట్టు కోవడంలో చాకచక్యంగా పని చేసినందుకు పోలీస్ శాఖ తిరుపతి రెడ్డి సేవలను గుర్తించి ప్రశంసా పత్రానికి ఎంపిక చేసింది. ఈ సందర్బంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మంత్రి, కలెక్టర్, ఎస్పీచేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం తన బాధ్యతను మరింత పెంచిందని పోలీసు శాఖలో మరింత బాధ్యతతో పని చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ సేవలు అందించిన ఎస్ఐ వెంకటేష్‌గౌడ్



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్ఐ వెంకటేష్ గౌడ్

**ఖిల్లాఘణపురం,జనవరి 26 ప్రభాతవార్త:** మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ వెంకటేష్ గౌడ్ ఉత్తమ సేవలకు గాను గురువారం గణతంత్ర దినో త్సవం సందర్బంగా మంత్రి నిరంజన్‌రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, ఎస్పీ అపూర్వ రావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. పోలీస్ స్టేషన్ లో అత్యుత్తమ సేవలు అందిస్తున్నందుకు ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని అందించడం హర్షనీయమని ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తెలి పారు. ప్రజలకు సేవ చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు నిరం తరం కృషి చేస్తానని అన్నారు. ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ వెంకటేష్‌గౌడ్‌ను ఎంపీపీ కృష్ణా నాయక్, జడ్పీటీసీ సామ్యా నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మురళీధర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ క్యామరాజు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడురాళ్ల కృష్ణయ్య, అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ



**కోయిల్‌కొండ,జనవరి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణా నికి గణతంత్ర దినోత్స వం రోజున ఎంపిపి శశికళ, జడ్పీటిసి విజయ భాస్కర్‌రెడ్డి, గ్రామసర్పంచ్ రాములు యాదవ్, ఎంపిటిసి రవికిరణ్‌కుమార్‌రెడ్డిలు భూమిపూజ చేశా రు. నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం సిడిపి నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవన నిర్మాణంకోసం 10 లక్షలు మంజూరు చేసినందుకు గ్రామసర్పంచ్‌రాములు యాదవ్, ఎంపిటిసి కిరణ్ కుమార్‌రెడ్డిలు ఎమ్మె ల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతుసమన్వయ కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, గ్రామ ఉపసర్పంచ్ శివారెడ్డి, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు శారదా దేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడీ టీవీ వితరణ



**ఖిల్లాఘణపురం,జనవరి26 ప్రభాతవార్త:** మండల పరిధి లోని పర్వ తాపూర్ ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలకు గణతంత్ర దినోత్సం గురు వారం రోజున చైతన్య యువజన సంఘం మాజీ అధ్యక్షుడు నాగ మల్లేష్‌గౌడ్, 48వేల విలువచేసే సోనీ కంపెనీ ఎల్ఈడీ టీవీ ని వితరణ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ క్లాసుల ద్వా విద్యా బోధన చేయడం వల్ల విద్యార్థుల్లో సంగ్రహణ శక్తి పెంపొందుతుందని ఆకాంక్షించారు. నేటి బాలలే రేపటి పౌరులు కావాలని ఆకాంక్షతో విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి 43 ఇంచుల ఎల్ఈడీ టీవీని అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన నాణ్యవంతమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి దాతలు సహకరించాలని అన్నారు. విద్యార్థులకు ఎల్ఓడీ టీవీ ద్వారా దృశ్య శ్రవణ పద్దతిలో విద్యాబోధన చేయాలని అన్నారు. ఎల్ఈడీ టీవీ పి వితరణ చేసిన నాగమల్లేష్ గౌడ్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ నిర్మల సుదర్శనాచారి, ఉపసర్పంచ్ మహేందర్, పాఠ శాల ఉపాధ్యాయులు గీత, లింగన్న, బాలకృష్ణ, అప్సర చైతన్య యోజన సంఘంసభ్యులు శ్రీను, నాగరాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్ మండల బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మల్దకల్,జనవరి 26 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో గురు వారం మండల బ్రాహ్మణ సం ఘం నూతన కమిటిని ఎన్నుకు న్నారు. గౌరవ సలహాదారులుగా ధీరేంద్రదాసు, ప్రహ్లాదరావు, మండల అధ్యక్షుడిగా బాబురావు, ఉపాధ్య క్షుడిగా అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా అరవింద్ రావు, కార్యదర్శిగా చంద్రశేఖర్‌రావు, కోశాధికారిగా శ్రావణ్ కుమార్, కన్వీ నర్‌గా నాగరాజు శర్మ, జిల్లా బ్రాహ్మణ సంఘం ప్రచారకర్త వెంకోబ్‌రావు, మీడియా ఇంఛా ర్జి ముకుందరావు, కార్యవర్గ సభ్యులు చక్రధర్, పురోహి తులు మధుసూ ధనాచార్యులు, రవి ఆచార్యులు, రమేషా చార్యులను ఏకగ్రీ వంగా ఎన్నుకు న్నారు. బ్రాహ్మణులు అంతా ఐకమత్యం తో కలిసి ఉండా లని ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏకతాటిపైకి వచ్చి సమస్యలు పరిష్క రించుకో వాలని అన్నారు. బ్రాహ్మణులపై ఏదైనా సంఘటన జరిగితే వెంటనే స్పం దించి వారికి అండగా నిలవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**మల్దకల్, జనవరి 26 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాల యంలో మల్దకల్ మం డల పరిధిలోని మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా జ్యోతికి చికిత్స నిమిత్తం మంజూరైన రూ. 9500ల చెక్కును అందజేశారు. కార్యక్ర మంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, మండల సర్పం చ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్

**తెల్కపల్లి,జనవరి 26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలుగు కులస్తుల కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి తెలుగుజాతి బిడ్డలంతా ముందుకు రావాలని జిల్లా తెలుగు భవనసాధన కమిటి కన్వీనర్ డా. పెబ్బేటి మల్లికార్జున్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని యోగా భవనంలో సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ తెలుగుభాష తెలుగు ప్రాంతం తెలుగుగడ్డ వీటి ఆధారంగా తెలుగు కులం ప్రాచుర్యత పొందిందని గుర్తు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో అత్య ధికంగా ఉండే తెలుగు కులస్తులు ఆర్థికంగా ఎదగాలని అభిప్రాయపడ్డారు. ఒక దగ్గర కూర్చుని మాట్లాడే వేదికగాని తెలుగు కులస్తులను ఐక్యపరిచే ఒక సంస్కృతి గాని లేకపోవడం వీరిని మరింత వెనుకబాటుకు నెట్టివేసిందని అన్నారు. ఈ ప్రాంతంలో ఆర్థికంగా ఎదగడానికి తెలుగు కులస్తులకు ఏకైక మార్గం చెరువులు, రిజర్వాయర్లు ప్రాజెక్టులు నదులేనన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న 6500ల చిన్న, పెద్ద చెరు వులలో నీటిని ఆదా చేసుకుని మత్స్య సంపదను అభివృద్ధి పరుచు కోవాలని తెలి పారు. మనమంతా ఐక్యంగా ఉంటూ మన కమ్యూనిటీ భవనాలతో పాటు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. మనది అతిపెద్ద సామాజిక వర్గమని గుర్తు చేశారు. అందుకే డా. బిఆర్ అంబేద్కర్ జ్యోతిబాపూలే చెప్పిన మార్గంలో పయనిస్తే ఆశించిన ఫలాలు లభిస్తాయని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో సందు యాదగిరి, సత్యం, అల్లోజీ, హరికృష్ణ, ఆంజనే యులు, నిరంజన్, సహదేవుడు, తిరుపతయ్య, పరమేశ్వర్, జంగయ్య, పాల్గొన్నారు.

## కాలుష్యం కోరల్లో కొట్టుమిట్టాడుతున్న రంగారెడ్డిగూడ

**అధికారులకు, ప్రజాప్రతినిధులకు కాలుష్యం పట్టదా..**

**జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ప్రశ్న**



**రాజాపూర్,జనవరి 26 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మం డలం రంగారెడ్డిగూడ గ్రామంలో వెలసిన బిలాస్ రాయిక ఐరన్ పరి శ్రమ కారణంగా గ్రామ పరిసర ప్రాం తాలు కాలుష్యమయంగా మారిపో యాయని జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. గురువారం ఈ మేరకు రాజాపూర్ మండలం, రంగారెడ్డిగూడెం గ్రామ శివారులో గల బిలాస్‌రాయ్ ఐరన్ పరిశ్రమ విడుదల చేస్తున్న కాలు ష్యంపై గత ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నానని అయినప్పటికి అధికారులు కాని ప్రజాప్రతినిధులు గాని స్పందించలేకపోవడం విచారకరమని అన్నారు. అధి కారుల కనుసన్నల్లోనే పరిశ్ర మలు కాలుష్యం వెదజల్లుతుండంతో భూగర్భ జలాలు, పంట పొలాలు నాశనం అవుతున్నాయని ప్రజల ఆరోగ్యం దెబ్బతిం టుందని ఆవేదన చెందారు. సంబం ధిత అధికారులకు నెలనెల మామూలు ముదుతుండడంతో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. జడ్చర్ల నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు కాలుష్యాన్ని విడుదల చేస్తూ పర్యావరణ ప్రకృతిని వినాశనం చేస్తూ అన్నదాతల వ్యవసాయ భూములను ఆగంచేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి పరిశ్రమలపై అధికారులు ప్రభుత్వం పెద్దలు కఠిన చర్యలు తీసుకోక పోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అనిరుధ్‌రెడ్డి హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ కులు తదితరులు ఉన్నారు.

## తూడి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు



హైమాస్ట్ లైట్లు ప్రారంభిస్తున్న ఎంపిపి మేగారెడ్డి

**పెద్దమందడి,జనవరి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో మంగంపల్లి గ్రామానికి చెందిన వివిఎసి ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ తూడి శ్రీనివా స్‌రెడ్డి సహకారంతో ఆరు హైమాస్ట్ లైట్లను ఏర్పా టు చేసినట్లు స్థానిక సర్పంచ్ ఆర్. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం సాయం త్రం పెద్దమందడి ఎంపిపి మేగారెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీని వాస్‌రెడ్డితో కలిసి హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. రూ. 4 లక్షల వ్య యంతో ఆరు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు. దాతలు సహృదయంతో గ్రామాలను అభివృద్ధి చేయడంలో దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని ఎంపిపి మేగారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెల్టూరు ఉపసర్పంచ్ నాగమణి నరేష్, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, నరేష్, రవిసాగర్, సాక వెంకటయ్య, మహేష్, డీలర్ శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ గుండెల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## యన్మగండ్లలో వ్యక్తి దారుణ హత్య


హత్యకు గురైన శివయ్య

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి26,ప్రభాతవార్త:** నవాబ్‌పేట మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన కోస్గి శివయ్య అలియాస్ పెంటయ్య (43) గురువారం దారుణ హత్యకు గురయ్యారు. రాత్రి కుటుంబ సభ్యులతో పాటే నిద్రించిన శివయ్య తెల్లవారే సరికి పడుకున్న చోటే శవమై కనిపించాడు. గుర్తు తెలియని వ్యక్తులు పదునైన ఆయుధంతో గొంతుకోసి హతమార్చారు. గమనించిన కుటుంబ సభ్యుల శివయ్య ఎందుకు లేవలేదని వెళ్లి చూడగా బెడ్‌షీట్ కప్పి ఉండడం చూసి దగ్గరుకు వెళ్లి గొంతుకోసి ఉండడాన్ని గమనించి గ్రామస్తులు, పోలీసులకు సమాచారం అంది ంచారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న పోలీసులు సంఘటనకు సంబంధించిన కార ణాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. కుటుంబ కలహాల కారణంగానే హత్యకు గురైఉంటాడని గ్రామ స్తులు ఆరోపించారు. మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌లో హమాలీగా పనిచేసే శివయ్య కుటుంబ సభ్యులతో నిత్యం గొడవపడేవాడని ఆయనతో కుటుంబ సభ్యులు సఖ్యతతో ఉండేవారు కారని అందువల్ల వారు హత్య చేసి ఉంటారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శివయ్య మార్కెట్‌లో పనిభారంతో కుటుంబ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసేవాడని అందువల్లే ఆయన చేష్టలకు విసిగి వేసారి మృతుడి భార్య కుటుంబ సభ్యుల సహకారంతో ఆ దారుణానికి ఒడిగట్టొచ్చని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు శివయ్య మృతదేహాన్ని మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలిం చారు. కుటుంబ సభ్యలను పోలీసులు విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న సర్పంచ్



**వనపర్తి రూరల్,జనవరి 26 ప్రభాతవార్త:** వనపర్తి మండలంలోని చీమనగుంటపల్లి గ్రామంలో పీవీ నరసింహరావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం ఎన్ఎస్ఎస్ క్యాంపును సర్పంచ్ రామేశ్వరమ్మ, ఎంపీటీసీ ధర్మశాస్త్రీ, హాజరై కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 51 నల్లని, 18 తెల్లని పశువులకు ఉచితంగా గర్భ నిర్ధారణ పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగిందని మండల పశు వైద్యుడు డా.ఆంజనేయులు పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు డా.శివ నాగపార్వతి, డా.జ్యోతి, డా.సుధీర్ బాబుచ యూనివర్సిటీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు, మండల పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ టీంను అభినందించిన మంత్రి


బీఆర్ఎస్ టీంను అభినందిస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి టౌన్,జనవరి26 ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని కలిసిన బీఆర్ఎస్ క్రికెట్ టీం ఇటీవల జరిగిన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సింగిరెడ్డి తారకమ్మ స్మారక జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జట్టు బీఆర్ఎస్ టీం కెప్టెన్ బెక్కరి రాము, బీఆర్ఎస్ టీం స్పాన్సర్ ను ఆయనతో పాటు సునీల్ వాల్మీకి, టీఆర్ఎస్ నాయకులు క్రికెట్ టీం క్రీడాకారులను మంత్రి అభినందించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ క్రికెట్ జట్టు ఉన్నతంగా క్రికెట్ లో రాణించి ఎన్నో విజయాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, సింగిరెడ్డి తారకమ్మ టోర్నమెంట్ ఆర్గనైజర్లు కౌన్సిలర్ పుట్ట పాకుల మహేష్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సూర్యవంశం గిరి, టీఆర్ఎస్ యూత్ నాయకులు హేమంత్, జీవి ప్రశాంత్, వ్యవసాయ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, ఆవుల ధర్మరాజు, వజ్రాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల ఉత్తమ ప్రతిభకు గుర్తింపు


ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంపిడిఓ రాఘవ

**ఇటిక్యాల,జనవరి 26 ప్రభాతవార్త :** భారతదేశ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల పరిధిలో పనిచేస్తూ ప్రజల పట్ల అంకితభావంతో పనిచేసిన వారి ప్రతిభను ఉత్తమఅధికారులు గుర్తించారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, జిల్లా ఎస్పీ రంజన్ రతన్ కుమార్‌ల చేతుల మీదుగా అలంపూర్ సిఐ సూర్యనాయక్, కోదండపురం ఎస్సై వెంకటస్వామి, ఇటిక్యాలఎంపిడిఓ రాఘవ, కొండేరు పంచాయతీ కార్యదర్శి మస్తాన్‌వలి, ఎఎన్ఎం నర్మద, ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈసందర్భంగా ఆ శాఖలో పని చేస్తూ ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్న సందర్భంగా ఆ శాఖల సిబ్బంది తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



**ఇటిక్యాల,జనవరి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల కోదండ రామాలయంలోని సరస్వతి ఆలయంలో గురువారం వసంత పంచమి సందర్భంగా ఆలయ అర్చకులు భువన చంద్రాచార్యులు, దినకర చార్యుల ఆధ్వర్యంలో వసంత పంచమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంత పంచమి కావడంతో మండల పరిధిలోని వివిధ గ్రామాల భక్తులు, చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు, చిన్నారులతో కలిసి తల్లిదండ్రులు సరస్వతి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అదేవిధంగా బీచుపల్లి పుణ్యక్షేత్రానికి చిన్నారుల సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావడంతో మరో బాసర పుణ్యక్షేత్రంగా బీచుపల్లి పుణ్యక్షేత్రం భక్తులతో సందడిగా మారింది. అనంతరం అక్షరాభ్యాసం సందర్భంగా 200ల మంది చిన్నారులకు ఆలయ అర్చకులు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ సురేంద్ర రాజు తెలిపారు. అదేవిధంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు సంగాల గ్రామానికి చెందిన అయ్యపురెడ్డి ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు ఆలయ మేనేజర్ తెలిపారు.

## హత్ సే హత్ జోగో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు



**అడ్డాకుల,జనవరి 26 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం శాకాపూర్ గ్రామంలో 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకోని గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ జెండా ఎగరవేసిన మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి.మధుసుదన్ రెడ్డి, అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన హత్ సే హత్ జోడో యాత్రను నేడు గ్రామంలో లాంఛనంగా ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశారు. తదనంతరం గ్రామంలోని పలు ఇళ్లకు వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై కాంగ్రెస్ పార్టీ తయారు చేసిన చార్జ్ షీట్ ను, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందేశాన్ని ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 6వ తేదీ నుండి పూర్తి స్థాయిలో గ్రామ గ్రామాన హత్ సే హత్ జోడో అభియాన్ కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరభ్యాసం చేయించిన మంత్రి నిరంజన్‌రెడ్డి


13వ వార్డు అధ్యక్షుడు గుంటి ప్రవీణ్ సాగర్ కుమారుడికి అక్షరాభ్యాసం చేయిస్తున్న మంత్రి

**వనపర్తి టౌన్,జనవరి 26 ప్రభాతవార్త:** 13వ వార్డు యువజన అధ్యక్షుడు గుంటి ప్రవీణ్ సాగర్ కుమారుడు గుంటి మహేష్ బాబుకు రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్‌పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్ పుట్ట పాకుల పార్వతమ్మ, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్,బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నింగికెగిసిన మువ్వన్నెల జెండా


జాతీయ జెండావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 26, ప్రభాతవార్త:** డీఈఓ కార్యాలయంలో.. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలును నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఘనంగా గురువారం నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో డీఈఓ గోవింద రాజులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ జనవరి 26 డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలైన దినోత్సవంగా వివరించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యను అందించే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో డీసీసీ అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జాతీయ జెండావిష్కరణ గావించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు కాంగ్రెస్‌రాష్ట్ర నాయకులు శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, డీసీసీ మహిళా అధ్యక్షురాలు రోహిణిరెడ్డి, నాగర్ కర్నూల్ మున్సిపాలిటి అధ్యక్షులు పాండు, నాయకులు నారాయణగౌడ్,ఎండీ.నిజాముద్దిన్, సుల్తాన్, శ్రీనివాసులు, ప్రెసిడెంట్ రాము, సలీం, శ్రీనివాస్‌రావు, రాజు, రమేష్‌రావు, రవీందర్‌గౌడ్, వెంకటేష్, భీముడు అహ్మెద్, సత్యం తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తి, జనవరి 26, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మనోహర, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ అశ్రిత కుమార్, ఆర్డీఓ కార్యాలయంలో రాజేష్‌కుమార్, డీఎస్పీ కార్యాలయంలో గిరిబాబు, సీఐ కార్యాలయంలో సీఐ సైదులు, సూర్య లతకాటన్ మిల్లు వద్ద యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, కౌన్సిలర్ సూర్యప్రకాష్‌రావు, పీఏసీఎస్ కార్యాలయం వద్ద పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, 19వ వార్డులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్, పలు కాలనీల్లో నిర్వహించిన గణతంత్ర్య దినోత్సవ వేడుకలకు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, యువజన సంఘాల ఆధ్వర్యంలో, పార్టీ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాఠశాలల వద్ద హెచ్ఎంలు జాతీయ జెండా ఎగురవేసి సంబురాలు నిర్వహించారు. పీబీఎస్ వృద్ధాశ్రమం వద్ద పీబీఎస్ నిర్వాహకులు వెంకటయ్య ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, కౌన్సిలర్లు లక్ష్మిచిన్న రాంరెడ్డి, ఏజాస్, బోజిరెడ్డి, బాలునాయక్, సౌజన్య, గోరటి శ్రీను, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్, డైరెక్టర్లు దేశం పుల్లారెడ్డి, రామునాయక్, శ్రీనివాస్‌రావు, ఫరీద్, సైదమ్మ, సీఈఓ వెంకటరెడ్డి, సిబ్బంది నాగమణి, రమాదేవి, జంగయ్య, తిరుపతయ్య, సాయి,అమీర్, రాజు, నాయకులు ముజీబ్, సూరి, సాధిక్, ముజ్జు, షకీల్, అలీం, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

**వృద్ధాశ్రమంలో:** కల్వకుర్తి పట్టణంలో ప్రజల భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఎగురవేశారు. వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పీబీఎస్ వృద్ధాశ్రమానికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవులు,మాజీ ఎంపీపీరామేశ్వరమ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వట్టెపు బాలయ్య, మాజీ వైస్ చైర్మన్ సింగం విజయ్‌గౌడ్, కల్వకుర్తి సీఐ సైదులు, ఎస్ఐ రాజు, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, శేఖర్, చౌహాన్, వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్య, సిబ్బంది, వృద్ధులు ఉన్నారు.

**వాసవీక్లబ్ ఆధ్వర్యంలో:** కల్వకుర్తి పట్టణంలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు క్లాస్మెంట్ క్లబ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగలను ఆయన కొనియాడారు. అదే విధంగా క్లబ్ యొక్క విశిష్టతను తెలియపరుస్తూ రాబోవు రోజుల్లో క్లబ్ సేవలను మరింత విస్తృత పర్చాలన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 108ఎ వైస్ గవర్నర్ కల్వ హరికృష్ణ, ఇరివెంటి రమేష్, కలిమిచెర్ల గోపాల్, కలిమిచెర్ల స్వాతి,నీల లింగం, దాచేపల్లి మనోహర్, గుగ్గిళ్ల శంకర్, జూలూరి సత్యనారాయణ, కూన సంతోష్, కూన సౌమ్య, బండారి రాఘవేందర్, బండారి శ్రీలేఖ, వాసవీక్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో:** కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ ప్రకాష్ అధ్యక్షతన 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సబ్ రిజిస్ట్రార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో నిర్వహించిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.










## పాఠశాలకు మైక్ అందజేత

**కెటిదొడ్డి,జనవరి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చింతల కుంట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థి అయిన రాఘవేంద్ర శెట్టి సౌజన్యంతో పాఠశాలకు మైక్ వితరణ చేశారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థి రాఘవేంద్రశెట్టి రూ. 25 వేల పరికరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆగస్టిన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రగతికి నిలయాలని ఇటువంటి పాఠశాలు సాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి రాజశేఖర్, సర్పంచ్ సువర్ణమ్మ, ఉపసర్పంచ్ ఉలిగప్ప, ఎంపిటిసి గోవింద్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రవికుమార్‌శెట్టి, కో ఆప్షన్ సభ్యులు హుస్సేన్, నవీన్‌కుమార్‌రెడ్డి,ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కళ్యాణం...కమనీయం



**బిజినేపల్లి,జనవరి 26 ప్రభాతవార్త:** ఆల్వేర్ మంగ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కళ్యాణం కన్నుల పండుగ కమనీయంగా సాగింది. స్వామివారికి ఆలయ చైర్మన్ జిల్లా శేఖర్‌రెడ్డి, ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ లావణ్య నాగరాజులు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం వేద పండితులు వేదమంత్రోచ్చరణల మధ్య స్వామివారి కళ్యాణంలో ముఖ్య ఘట్టాలైన జిలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు వేయించి కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. కళ్యాణం అనంతరం భక్తులకు ఉచిత అన్నదానం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గాడి సురెందర్, చొప్పరి బాలస్వామి, గంధం వెంకటేష్, పెద్ద కురుమయ్య, శివ, నాగరాజు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

**కల్వకుర్తి, జనవరి 26, ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని టీఎన్జీఓ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు, కంటి వైద్య నిపుణులు బావండ్ల వెంకటేష్ అన్నారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో ఫ్రెండ్లీ షెటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కార్యక్రమానికి టీఎన్జీఓ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు, కంటి వైద్య నిపుణులు బావండ్ల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడల్లో ఇరుజట్లు గెలుపోటములను సమానంగా తీసుకొని స్నేహ పూర్వకమైన వాతావరణంలో క్రీడలను నిర్వహించాలన్నారు. క్రీడల్లో ఓటమి పాలైన క్రీడాకారులకు గెలుపుకు నాంది అని ఆయన సూచించారు క్రీడల వల్ల మానవ సంబంధాలు మెరుగు పడుతాయని, క్రీడలతో శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి ఆటల పోటీలు ఎంతో దోహద పడుతాయన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించిన వారె అసలైన క్రీడాకారులుగా రాణిస్తారని, ప్రతి క్రీడాకారుడు తనకు నచ్చిన క్రీడా రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిల్లో రాణించాలన్నారు.కార్యక్రమంలో టీఎన్జీవోసభ్యులు శ్రీనివాసులు, క్రీడాకారులు ఉన్నారు.



## ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలి


ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేస్తున్న దృశ్యం

**వెల్దండ,జనవరి 26 ప్రభాతవార్త:** భక్తితోనే ముక్తి లభిస్తుందని ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నారాయణపూర్ గేటు సమీపంలో వెలిసిన శ్రీసిద్ది బుద్ది సహిత విజయ గణపతి శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమ పూజలకు ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో భక్తులకు దైవభక్తితో పాటు మానసిక ప్రశాంతత చేకూరే విధంగా ఇటువంటి దేవాలయాలు ఉండడం మన ప్రాంతానికి గర్వకారమణమని దేవాలయంలోని నూతన ధ్వజస్తంభ మాత మాదాడి దీప భరత్‌రెడ్డిలను అభినందించారు. దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, సుభాషిని, వరప్రసాద్‌రెడ్డితో పాటు ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య,చంద్రశేఖర్,కొండల్ యాదవ్, రమేష్ నాయక్, తిరుపతయ్య, రమేష్‌గౌడ్, జగన్, భాస్కర్‌తో పాటు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఉన్నంత వరకు దేశాన్ని ఐక్యంగా ఉంచుతాం!

**పెబ్బేరు,జనవరి 26 ప్రభాతవార్త:** టీపీసీసీ పిలుపుమేరకు రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జోడోయాత్ర ఈనెల 30న ముగుస్తున్న సందర్భంగా ఈ పాదయాత్రలో రాహుల్ గాంధీ ప్రజలకు అందించిన సందేశాలను దేశ ప్రజలు ఏం కోరుకుంటున్నారనే ఆశయాలను ప్రతి ఇంటికి చేరవేయాలని త్ సే హత్ జోడో అభియాన్ కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రననేతలు శ్రీకారం చుట్టారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎ.విజయవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం కాంగ్రెస్ పార్టీ చరిత్రలో అతి ముఖ్యమైనదని కావున మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పునః వైభవం వస్తుందని తెలంగాణ ఇచ్చిన పార్టీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని అది తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. హత్ సే హత్ జోడో అభియాన్ కార్యక్రమం పేరిట ప్రతి గ్రామం కడపకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కారపాకుల వెంకటరాములుచ ఎస్సీ సెల్ జిల్లాఅధ్యక్షుడు గంధం రాజశేఖర్, టీ.సత్యనారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్, సీనియర్ నాయకులు బుర్రమోని రాములు యాదవ్‌చ మాజీ ఎంపీటీసీ సభ్యులు మణ్యం, ఎండి బషీర్, యుగంధర్ రెడ్డి, రణధీర్ రెడ్డి, షెకీల, జగదీశ్వర్ రెడ్డి, నరసింహ నాయుడు, సర్వేష్, నరేందర్,రాజు నాయక్, మాజీ డైరెక్టర్ రాములు గంధం సునీల్, మైనార్టీ ప్రెసిడెంట్ జాంగీర్, బీసీ సెల్ ప్రెసిడెంట్ రాము, టౌన్ యూత్ ప్రెసిడెంట్ భాను, అసెంబ్లీ యూత్ వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు పి.అనిల్, గంధం అంజి, వినయ్‌చ ఖాశీం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీతిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సీనియర్ సివిల్ జడ్జి

**మల్దకల్,జనవరి 26 ప్రభాతవార్త:** గద్వాల సీనియర్ సివిల్ జడ్జి ఘంటా కవితాదేవి కుటుంబ సభ్యులతో కలిసి గురువారం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి, అర్చకులు మధుసూదనచారి పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు చేయించారు. ఈ సందర్భంగా వారికి దేవాలయ చరిత్రను ఆలయ ఛైర్మన్ వివరించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు ఘన సన్మానం

**రాజాపూర్,జనవరి 26 ప్రభాతవార్త:** ఉమ్మడి బాలానగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ నేనావత్ రజిని జగన్‌నాయక్‌ను గురువారం రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటి డైరెక్టర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటి రైతన్నల అభివృద్ధి కోసం వారి సౌకర్యాల కోసం కృషి చేయాలని శ్రీశైలం యాదవ్ పలువురు ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకట్రావును మార్కెట్ కమిటి ఛైర్మన్ దంపతులు మర్యాదపూర్వకంగా కూతురుతో కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న అగ్రికల్చర్ ఏఓ డాకేశ్వర్‌గౌడ్

**వీపనగండ్ల,జనవరి26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయంలో పని చేస్తున్న డాకేశ్వర్ గౌడ్ కు గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాన్ని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష చేతులమీదుగా అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నందుకుఆనందంగాఉందని అలాగే తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.ప్రశంసా పత్రం అందుకున్న డాకేశ్వర్‌ను మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 26, ప్రభాతవార్త:** జిల్లా ప్రభుత్వా సుపత్రిలో ఒక గుర్తు తెలియని మహిళా భోజనం చేస్తూ అలాగే మృతి చెందిందని, అక్కడ చూసిన వారు స్థానిక పోలీసులకు సమాచారమిచ్చారని ఎస్ఐ తెలిపారు. మృతి చెందిన మహిళా వయస్సు 70 సం॥లు ఉంటుందని, ఆమె గులాభి మరియు నీలం రంగు గల చీర మరియు కాషాయపు రంగు జాకెట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతి చెందిన మహిళా ఎవరికైనా తెలిస్తే 9440 795733, 9440795734లకు సంప్రదించాలన్నారు.

## రిక్రియేషన్ క్లబ్ సభ్యులుగా నల్లబ్రోలు సురేష్‌రెడ్డి ఉపాధ్యక్షులుగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ,జనవరి 26 ప్రభాతవార్త:** వెల్దండ మండల రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులుగా నల్లబ్రోలు సురేష్‌రెడ్డి,ఉపాధ్యక్షులుగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం రిక్రియేషన్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.సభ్యుల ఆమోదం మేరకు నూతన క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులుగా నల్లబ్రోలు, సురేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి ఉప్పు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పూరిశివ, క్రీడా కార్యదర్శి అమర్‌నాథ్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శి మోహన్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శి భరతయ్య, కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి, శేఖర్, ఆంజనేయులు, రామకృష్ణగౌడ్, శేఖర్‌రెడ్డి, ఆడిట్ కమిటి సభ్యులు బచ్చు రామకృష్ణ, కృష్ణారెడ్డి, జైపాల్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేష్‌రెడ్డి మాట్లాడుతూ క్లబ్ ద్వారా మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## ఉత్తమ పోలీస్ అవార్డు పొందిన ఎస్సై

**వెల్దండ,జనవరి 26 ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చి శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి కనబర్చిన ఎస్సై శ్రీనివాస్ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో గురువారం కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, ఎస్పీ మనోహర్, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, జడ్పీ ఛైర్‌పర్సన్ శాంతకుమారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగాఎస్సై శ్రీనివాస్‌ను సిఐరామకృష్ణ, పోలీస్ సిబ్బంది తోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభినందనలు తెలిపారు.

## దేవరకద్ర రైల్వేస్టేషన్‌లో క్యాంటిన్ ప్రారంభం

**దేవరకద్ర,జనవరి 26 ప్రభాతవార్త:** దేవరకద్ర రైల్వేస్టేషన్‌లో గురువారం క్యాంటిన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టార్ నవీన్‌కుమార్,వీరప్పయ్య దేవస్థానం మాజీ చైర్మెన్ కొండ భాస్కర్‌రెడ్డి,నాయకులు అంబేద్కర్, భవానిశంకర్, వెంకటేష్, కురుమూర్తి,రాజ్,అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.